RNI NO.TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

వరంగల్ | సంచిక 279 | సంపుటి 4 | శుక్రవారం | 10-07-2026 | పేజీలు 4 | వెల 3/-

## నేడు విద్యాసంస్థలు బంద్

హైదరాబాద్ జులై 9(ప్రభాత గమనం):



విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపు నిచ్చాయి. ఈ బంద్ కారణంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు మూతపడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు ప్రధాన పట్టణాల్లో ప్రభావం ఎక్కువగా ఉండవచ్చు. ఈ బంద్‌తో పాటు జూలై 11న రెండో శనివారం, జులై 12న ఆదివారం కూడా సెలవులు ఉండటంతో విద్యార్థులకు వరుసగా మూడు రోజుల పాటు విరామం లభించే అవకాశం కనిపిస్తోంది.



2

## బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా వద్దిరాజు రవిచంద్ర

- కేసీఆర్ నిర్ణయం..
- రిటైర్ అయిన కే.ఆర్. సురేష్ రెడ్డి స్థానంలో నియామకం
- రాజ్యసభలో పార్టీ పక్ష నేతగా బాధ్యతలు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను పార్టీ అధినేత కేసీఆర్ నియమించారు. ఇటీవల పదవీ విరమణ చేసిన కే.ఆర్. సురేష్ రెడ్డి స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. రాజ్యసభలో పార్టీ పక్ష నేతగా వ్యవహరించనున్న రవిచంద్ర ప్రస్తుతం పార్లమెంటరీ పార్టీ ఉపనేతగా కొనసాగుతున్నారు.

## తెలంగాణను నెంబర్-1 రాష్ట్రంగా

# తీర్చిదిద్దుతాం

- రాజకీయాలు ఎన్నికల వరకే.. ▪ రాష్ట్రాభివృద్ధే మా ప్రభుత్వ లక్ష్యం

- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- 'క్యూర్' ఏరియాను పూర్తిస్థాయి సర్వీస్ సెక్టార్‌గా అభివృద్ధి
- సీతారాంపూర్‌లో ప్రీమియర్ ఎనర్జీస్ సోలార్ మాడ్యూల్ యూనిట్ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూలై 9 (ప్రభాత గమనం):

తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలు, ఆరోపణలు ఎలా ఉన్నా రాష్ట్రాభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాం పూర్‌లో ప్రీమియర్ ఎనర్జీస్ నెక్స్ట్‌జెన్ సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను గురువారం ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత, ప్రణాళికాబద్ధ మహానగరంగా తీర్చిదిద్దేందుకు ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 'క్యూర్' ఏరియాను పూర్తిస్థాయి సర్వీస్ సెక్టార్‌గా అభివృద్ధి చేస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రాన్ని క్యూర్–ప్యూర్–రేర్ ప్రాంతాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2030 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అవసరమని, అందుకే స్కిల్స్ యూనివర్సిటీతో పాటు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సీతారాంపూర్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి పట్టాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, బుద్వేల్–కొడంగల్ రహదారి నిర్మాణం వేగంగా కొనసాగుతోందని వెల్లడించారు. ప్రతిపక్షాలను ఉద్దేశించి ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమేనని, అయితే ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని సీఎం సూచించారు. ప్రజల సహకారంతో తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలబెడతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. క్లీన్ ఎనర్జీ, సోలార్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



2

## చివరి లబ్ధిదారుడి వరకు

# పథకాలు చేరాలి

- ప్రతి రంగంలో నాణ్యత, పారదర్శకత, సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వాలి
- టీబీ నిర్మూలన, పల్స్ పోలియో, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- హనుమకొండ-వరంగల్ జిల్లాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సమీక్ష

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నాణ్యత, పారదర్శకత, సాంకేతికతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి లబ్ధిదారునికి చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గవర్నర్ ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. టీబీ నిర్మూలన, పల్స్ పోలియో కార్యక్రమాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ, ప్రజా సేవల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

— హనుమకొండ, ప్రభాత గమనం

## వరంగల్ సీపీని కలిసిన ప్రజాప్రతినిధులు

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్వేతా రెడ్డి, ఐపీఎస్‌ను గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, ఈవి శ్రీనివాస్ రావు పోలీస్ కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు సమర్థవంతమైన పోలీసింగ్ అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ తమ అభినందనలు తెలిపారు. పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## వాణిజ్య పంటల సాగుతో అధిక లాభాలు

- పంట మార్పిడి విధానంపై అవగాహన పెంచుకోవాలి
- నానో యూరియా వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలి
- వడ్డీ లేని రుణాలతో కొత్త వ్యాపారాలను ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

04



## సరికొత్త ప్రణాళికలతోనే

# గ్రామ స్వరాజ్యం సాధ్యం

- ప్రజాప్రతినిధులు–అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలి
- ఎంపీ బలరాం నాయక్
- భద్రాచలంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం

3




గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలను అమలు చేసినప్పుడే మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమవుతుందని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. భద్రాచలంలో సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) ప్రాంతీయ శిక్షణా కార్యక్రమంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.

## రూ.5కోట్ల విలువైన గంజాయి దహనం

- వరంగల్‌లో రూ.5 కోట్ల విలువైన 862 కిలోలు..
- ములుగులో రూ.33.50 లక్షల విలువైన 67 కిలోలు
- కోర్టు అనుమతులతో శాస్త్రీయ విధానంలో నిర్మూలన
- మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసుల స్పష్టం

2



మాదకద్రవ్యాల నిర్మూలనకు తెలంగాణ పోలీసులు చేపడుతున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్, ములుగు జిల్లా పోలీసులు భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని గురువారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. కోర్టు అనుమతులు, డ్రగ్ డిస్పోజల్ కమిటీల పర్యవేక్షణలో మొత్తం 929 కిలోల గంజాయి (వరంగల్ లో 862 కిలోలు, ములుగులో 67.013 కిలోలు)ను నాశనం చేశారు. వీటి అంచనా విలువ రూ.4.64 కోట్లకు పైగా ఉండగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసు అధికారులు స్పష్టం చేశారు.



# రూ.4.31 కోట్ల విలువైన 862 కిలోల గంజాయి దహనం

**వరంగల్ క్రైం, ప్రభాత గమనం :**

హైదరాబాద్‌లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్వాధీనం చేసుకున్న భారీ మొత్తంలో గంజాయిని గురువారం శాస్త్రీయ పద్ధతిలో దగ్ధం చేశారు. కమిషనరేట్ పరిధిలో నమోదైన మొత్తం 86 గంజాయి కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న 862 కిలోల గంజాయిని, సుమారు రూ.4 కోట్ల 31 లక్షల విలువైన మాదకద్రవ్యాన్ని హనుమకొండ జిల్లా అమ్మవారిపేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద ఇన్సినరేషన్ (దగ్ధం) విధానంలో పూర్తిగా నాశనం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా కోర్టు అనుమతులు, నిబంధనలను పాటిస్తూ డ్రగ్ డిస్పోజల్ కమిటీ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ నిర్వహించబడింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు తెలంగాణ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, డీసీపీ ఈస్ట్ జోన్ శ్రీ అంకిత్ కుమార్ సంక్వార్, ఐపీఎస్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ సీసీఆర్‌బీ పి. డేవిడ్ రాజు, ఇన్‌స్పెక్టర్లు సంజీవరావు, ఎస్ఐ నరేష్తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**ములుగు జిల్లాలో 67 కిలోలు దహనం**

'ఈగల్ ' ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఎన్డీపీఎస్ చట్టం కింద ఉన్న కేసులకు సంబంధించిన భారీ పరిమాణంలోని ఎండు(డ్రై) గంజాయిని గురువారం చట్టప్రకారం పోలీసులు పూర్తిగా దహనం చేశారు. ములుగు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సమావేశం నిర్వహించి, న్యాయస్థాన అనుమతితో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సుమారు రూ. 33.50 లక్షల విలువ గల 67.013 కిలోల పొడి గంజాయిని నిబంధనల ప్రకారం పూర్తిగా నాశనం చేశారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఆదేశాల మేరకు ములుగు డీసీఆర్బీ డీఎస్పీ కిషోర్ కుమార్, మంగపేట ఎస్సై టీవీకే సూరి, డీసీఆర్బీ ఎస్సై వెంకటేష్ మరియు పోలీస్ బృందం ఆధ్వర్యంలో ఈ మాదక ద్రవ్యాలను నిర్దేశిత వరంగల్ కాకతీయ మెడి వేస్ట్ యూనిట్ లో ప్రత్యేక యంత్రాల ద్వారా పూర్తిగా దహనం చేశారు.



# కేసముద్రంలో విషాదం

- అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా సతీమణి మృతి
- పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

**కేసముద్రం, జూలై 09:( ప్రభాత గమనం):**

కేసముద్రం మండల అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన సతీమణి బుధవారం సాయంత్రం తన నివాసంలో అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గురువారం ఏలియా నివాసానికి చేరుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్లు పురం రాజమణి రమేష్, పాయిరాల శరత్ యాదవ్, ఆగే రాము, రావుల వినయ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ వీరునాయక్, మండల మాజీ జనరల్ సెక్రెటరీ కమటం శ్రీనివాస్ ఉన్నారు. అలాగే కాలనీ పెద్దమనుషులు, మాజీ వార్డు సభ్యులు దండు శ్రీనివాస్, మాజీ అమీనాపురం స్కూల్ చైర్మన్ వేల్పుగొండ ఆనంద్, రావుల వెంకన్న, యువజన నాయకులు పులిపాక పవన్, చంటి, శ్రావణ్, హరీష్ సానుభూతిని ప్రకటించారు.

# చివరి లబ్ధిదారుడి వరకు పథకాలు చేరాలి

- ప్రతి రంగంలో నాణ్యత, పారదర్శకత, సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వాలి
- రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**హనుమకొండ, జూలై 09(ప్రభాత గమనం):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి వాటి ప్రయోజనాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర గవర్నర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం వందే మాతరం, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల చారిత్రక నేపథ్యం, అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, వైద్య–ఆరోగ్య సేవలు, వ్యవసాయం, మౌలిక వసతులు, ఇతర కీలక అంశాలపై జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపడుతున్న భద్రత తదితర చర్యలను పోలీస్ కమిషనర్ శ్వేత వివరించారు.




ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ, టీబీ నిర్మూలనకు మరింత పటిష్ట చర్యలు చేపట్టాలని, విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వ్యాధి నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం వంద శాతం లక్ష్యంతో అమలయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించామని పేర్కొన్న గవర్నర్, పరిపాలనలో ఎదురయ్యే చిన్నచిన్న లోపాలను ఎప్పటికప్పుడు సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. జిల్లాల అభివృద్ధికి జిల్లా పరిపాలన, పోలీసు శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,. హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని అన్నారు. వర్షాకాలంలో సంక్షేమ హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో అత్యవసర మౌలిక వసతులు, మరమ్మతులు, డ్రైనేజీ తదితర పనుల కోసం ప్రతి జిల్లాకు రూ. కోటి వరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి హాస్టల్‌లో స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, వేడి నీటి సదుపాయం, డ్రైనేజీ నిర్వహణ, విద్యుత్ భద్రత, వంటశాలలు, మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పైకప్పుల లీకేజీలు, దెబ్బతిన్న భవనాలు, నీటి సరఫరా, డ్రైనేజీ తదితర పెండింగ్ మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. హాస్టళ్లలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధులు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సామగ్రి, అత్యవసర వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అత్యవసర నిధులను పారదర్శకంగా, అవసరాలకు అనుగుణంగా వినియోగించి, విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్లను ఆదేశించిన మంత్రి, "హాస్టళ్లలో చదువుతున్న ప్రతి విద్యార్థి భద్రత, ఆరోగ్యం, విద్యా ప్రగతి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం" అని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి లబ్ధిదారునికి చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేసి, హనుమకొండ, వరంగల్ జిల్లాలను అన్ని రంగాల్లో ఆదర్శ జిల్లాలుగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లాల ఆదనవు కలెక్టర్లు రవి సంధ్యారాణి, వరంగల్ డీసీపీ ధారా కవిత, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో వేగం పెంచాలి

- పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ములుగు ఆర్డీవో క్రిష్ణవేణి
- క్షేత్రస్థాయి సిబ్బందికి కీలక ఆదేశాలు

**ములుగు, జులై 9(ప్రభాత గమనం) :**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కృష్ణవేణి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కొత్తగూడ మండలంలోని కొత్తగూడ గ్రామపంచాయతీ, పొగుళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను కొత్తగూడ తహసిల్దార్ రాజుతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనుల పురోగతిని పరిశీలించిన ఆర్డీవో, పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), గ్రామస్థాయి క్షేత్ర సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డేటాను నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పారదర్శకత, కచ్చితత్వం, వేగంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్నికలు), ఆర్ఐ, జీపీఓ, బీఎల్‌వోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన గీసుకొండ సీఐ

- ఊకల్ క్రాస్ వద్ద రోడ్డుపై బురద తొలగింపు
- వాహనదారుల భద్రత కోసం గీసుగొండ పోలీసుల చర్యలు

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊకల్ క్రాస్ వద్ద లారీ అసోసియేషన్‌కు చెందిన లారీలు పార్కింగ్ చేసే ప్రదేశం నుండి లారీలు రోడ్డుపైకి రావడం వల్ల మట్టి ప్రధాన రహదారిపై చేరి బురదగా మారింది. దీంతో వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందనే విషయం తెలుసుకున్న గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ మరియు ఎస్ఐ అనిల్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ లారీ అసోసియేషన్ ప్రతినిధులు, లారీ డ్రైవర్లు మరియు స్థానికుల సహకారంతో రోడ్డుపై పేరుకుపోయిన బురద, మట్టిని వెంటనే తొలగించి రహదారిని పరిశుభ్రం చేయించారు. దీంతో వాహనాల రాకపోకలు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు



ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఈ సందర్భంగా గీసుగొండ పోలీసులు లారీ యజమానులు, డ్రైవర్లు వాహనాలను పార్క్ చేసే సమయంలో మట్టి ప్రధాన రహదారిపైకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలు రహదారులపై ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# మితిమీరిన వేగమే ప్రమాదాలకు కారణం

- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు
- వరంగల్ ట్రాఫిక్ సీఐ సుజాత

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

వరంగల్ వెటర్నరీ ఆస్పత్రిలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ట్రాఫిక్ సీఐ సుజాత విద్యార్థులను ఉద్దేశించి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, సీట్‌బెల్ట్ వినియోగంతో ప్రాణాంతక ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. 18 ఏళ్లలోపు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే అతివేగం, సిగ్నల్ జంపింగ్ ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ వేగ పరిమితులు, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్, నకిలీ లేదా స్పష్టంగా కనిపించని నంబర్ ప్లేట్లపై కఠిన జరిమానాలు విధిస్తామని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను వెంట ఉంచుకోవాలని లేదా డిజిలాకర్‌లో భద్రపరచుకోవాలని సూచించారు. అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ వంటి అత్యవసర సేవా వాహనాలకు రోడ్డుపై ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్

- గంజాయిని స్వాధీనం చేసుకున్న టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

మహబూబాబాద్ పట్టణ పరిధి గాయత్రి గుట్ట ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన తనిఖీలలో గంజాయి తాగుతున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి తెలిపారు. నిందితుల వద్ద నుండి సుమారు రూ.64,000/- విలువచేసే మొత్తం 1కేజీ ఎండు గంజాయిని మరియు ఒక బజాజ్ మోటార్ సైకిల్ తో పాటు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరియు తప్పించుకున్న ముగ్గురు నిందితుల కొరకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం మరియు రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, యువత మత్తుకు బానిసై జీవితాలు పాడు చేసుకోవద్దని, ప్రజలు ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు గడ్డం ఉమా. శివరామకృష మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జె. జీవన్ కుమార్ ని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయవ్యవస్థ, పోలీసు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన న్యాయ, భద్రతా సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని ఆకాంక్షించారు.



# బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎంపీ వద్దిరాజు

- నియమించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ఇటీవలే రిటైర్ అయిన సురేష్ రెడ్డి

**హైదరాబాద్, జులై 9(ప్రభాత గమనం):**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నియమితులయ్యారు.ప్రస్తుతం పార్లమెంటరీ పార్టీ ఉప నేతగా వ్యవహరిస్తున్న రవిచంద్రను బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమించారు.బీసీలతో పాటు బహుజనులు,పార్టీకి రవిచంద్ర అందిస్తున్న సేవలను గుర్తించిన కేసీఆర్ ఆయన్ను రెండో సారి రాజ్యసభకు పంపడం జరిగింది.రాజ్యసభ సభ్యుడిగా ఉన్న డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ శాసన మండలికి వెళ్లడంతో,ఆ స్థానంలో రవిచంద్రను కేసీఆర్ ఎంపిక చేశారు. ఆ తర్వాత కేసీఆర్ ఆశీస్సులతో రెండో సారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ నుంచి రాజ్యసభకు నలుగురు కే.ఆర్.సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర ఎన్నికయ్యారు. పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సురేష్ రెడ్డి ఇటీవల రిటైర్ కాగా,ఆ స్థానంలో రవిచంద్రను బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ నియమించారు. రవిచంద్ర పదవీ కాలం 2030 ఏప్రిల్ వరకు ఉంది. ఆయన పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం, బొగ్గు,గనుల శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.కాగా, తనను పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎంపిక చేయడం పట్ల వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





# టీఆర్పీలోకి చేరికలు

- పలువురు యువకులు, మహిళా కార్యకర్తల చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**ఆర్మూర్, జులై 9(ప్రభాత గమనం):**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గ పర్యటనలో ఉన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో టీఆర్పీలో పలు చేరికలు జరిగాయి. ముప్కాల్, జక్రాన్‌పల్లి, ఆలూర్, కమ్మర్‌పల్లి మండలాలకు చెందిన యువతతో పాటు పలువురు మహిళా కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై టీఆర్పీలో చేరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన అజెండా అని ఆయన పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో మరింత బలోపేతం చేయాలని నూతనంగా చేరిన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దొంతుల సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాధ, జిల్లా ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# భూముల రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే
- డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ సాంకేతికతతో పారదర్శక సర్వే
- 60 రోజులకు మించి భూ భారతి దరఖాస్తులు పెండింగ్ లో ఉండొద్దు
- రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్
- భూముల రీసర్వే, నక్ష భూములపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**మహబూబాబాద్, జులై 9(ప్రభాత గమనం):**

భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.భూముల రీ సర్వే, నక్ష భూముల అంశాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు.డీజీపీఎస్ (డిజిపిఎస్), రోవర్స్, జీఐఎస్ (జిఐఎస్) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు.రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు. రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని, సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటులో ఉందని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు. రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో అసాధారణ జాప్యం పై ఉన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, సాధారణ విధులు నిర్వహించడానికి కోర్టు ఆదేశాలు అవసరమా అని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు.ప్రస్తుతం ప్రతి అధికారి వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై హైకోర్టు వివరణ కోరుతోందని, స్పందించేందుకు నాలుగు వారాల గడువు లభించిందన్నారు. రెవెన్యూ కార్యాలయంలోనూ భూ భారతి దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ ఆర్.డి.ఓ, రాజేశ్వరి, తొర్రూరు ఆర్డీవో గణేష్, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ వినోద్ కుమార్, ట్రైనింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# డోర్నకల్ పీహెచ్సీలో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ తనిఖీ

**డోర్నకల్, జులై 9(ప్రభాత గమనం):**

గురువారం డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించి ఆరోగ్య సేవలు ప్రజలందరికీ అందేటట్లు మందులు నిల్వ చేసుకోవాల్సిందిగా వైద్యాధికారికి సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సాధించాలని తెలియజేశారు. వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలలో భాగంగా మలేరియా,డెంగ్యూ లాంటి జ్వరాలు ప్రబలకుండా దోమలు పుట్టకుండా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా ఇంటింటి సర్వే లు నిర్వహించి లార్వాలో తొలగించాలని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత జాగ్రత్తలపై గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.హెచ్ పి వి వ్యాక్సిన్ – గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా 14 సంవత్సరాల నిండిన 15 సంవత్సరాల లోపల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పకుండా ఇప్పించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లు, హైస్కూల్లో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను జాతీయ నులి పురుగుల దినోత్సవ సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు మింగడం వలన మానసిక పెరుగుదల మరియు నులి పురుగులను నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సాధారణ ప్రసవాలు జరుగునట్లు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ప్రాథమిక కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ సాత్విజ మరియు ఆశలకు సూచించారు. ఇట్టి తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# శ్రీమాత జ్యువెలరీ షాప్ ప్రారంభం

- ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

**పాలకుర్తి, జులై 9(ప్రభాత గమనం):**

పాలకుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీమాత జ్యువెలరీ షాప్‌ను పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి వ్యాపార సంస్థలు మరిన్ని ఏర్పాటవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్,ఎఎంసి ఛైర్పర్సన్ మంజుల నాయక్,మండల యూత్ అధ్యక్షుడు హరీష్,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వ్యాపారవేత్తలు,అభిమానులు,పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# సరికొత్త ప్రణాళికలతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం

- మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్
- గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు
- భద్రాచలం నియోజకవర్గ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం

**భద్రాచలం, జులై 9( ప్రభాత గమనం):**

గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కట్టుబడి పనిచేసినప్పుడే మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన "గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక" (జిపిడిపి) ప్రాంతీయ శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..ప్రతి గ్రామం తన సొంత వనరులను, అవసరాలను గుర్తించి శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలకు కేటాయించే నిధులను ఎలాంటి దుర్వినియోగం కాకుండా, అత్యంత ప్రాధాన్యత కలిగిన పనులకు మాత్రమే ఖర్చు చేయాలని కోరారు.గ్రామాల రూపురేఖలు మార్చడంలో కొత్తగా ఎన్నికైన,సీనియర్ సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని, స్థానిక సమస్యల పరిష్కారానికి వారు నిరంతరం



అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శులు కేవలం ప్రభుత్వ నిబంధనలకే పరిమితం కాకుండా, సర్పంచ్‌లతో కలిసి గ్రామ సభలను విజయవంతం చేయాలని, ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతి పంచాయతీలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు మరియు హరితహారం వంటి పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని శిక్షణలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, జిల్లా పంచాయతీ అధికారులు, ఇంచార్జ్ అధికారులు, పెద్ద సంఖ్యలో సర్పంచ్‌లు, మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

- జిల్లా కేంద్రంలో ఐద్వా మహిళ సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన

**మహబూబాబాద్, జులై 9(ప్రభాత గమనం):**

రాజస్థాన్లో 13 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను బహిరంగంగా ఉరితీయాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చింత మౌనిక,జిల్లా నాయకురాలు అలవాల సత్యవతిలు డిమాండ్ చేశారు.రాజస్థాన్లో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన 32 మంది నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సభ్య సమాజం తలదించుకునేలా మైనర్ బాలికపై 32 మంది దుర్మార్గులు మానవ మృగాల లాగా వ్యవహరించి ఐదు రోజులపాటు హత్యాచారం జరిపి చంపడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.హత్యాచారానికి గురైన బాధితురాలి కుటుంబానికి ఆయా ప్రభుత్వాలు అన్ని రకాలుగా అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా,పట్టణ కమిటీ సభ్యులున్నారు



# 'రైతు ఆశీర్వాద సభ'కు భారీగా తరలిరావాలి..

- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం, జులై 9(ప్రభాత గమనం):**

చింతకాని మండలం జగన్నాథపురం వద్ద నేడు నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ'ను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర రైతాంగానికి రూ. 9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరితో పాటు పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. కావున మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పాలేరు పరిధిలోని ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థాయిలో సమన్వయం చేసుకొని ప్రజలను, రైతులను భారీ సంఖ్యలో సభా వేదికకు తరలించి సభను జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# హామీల అమలు కోసం మిలిటెంట్ ప్రజా ఉద్యమాలు

- 15న నిరుద్యోగ సమస్యలపై ఆందోళనలు...
- ఉప చట్టం వెంటనే రద్దు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు గొల్లపల్లి నాగయ్య

**మహబూబాబాద్ జులై 9(ప్రభాత గమనం) :**

ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో మిలిటెంట్ ప్రజా ఉద్యమాలను నిర్వహించనున్నట్లు సిపిఐ (ఎం) రాష్ట్ర నాయకులు గొల్లపల్లి నాగయ్య వెల్లడించారు. మహబూబాబాద్ పెరమళ్ళ జగన్నాథ భవనం లో గత రెండు రోజులుగా జరుగుతున్న సిపిఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా గురువారం ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ భూమిలేని మహిళలకు ఉపాధి హామీ పథకం కింద 12000 ఇస్తామని ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రకటించింది. దానిని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆసరా పథకం కింద దళిత ఎస్టి కుటుంబాలకు 12 లక్షల రూపాయలు ఇస్తామన్నారు ఇంతవరకు దాని ఊర్సే లేదని ఎద్దేవ చేశారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ కుటుంబానికి ఒక్కంటికి 6 లక్షల రూపాయలు ఇండ్లు ను ఇస్తామని ఇవ్వలేదన్నారు. ఆసరా పథకం ద్వారా పెన్షన్ 4 నుంచి 6వరకు పెంచు తమన్నారు. దానిని అమలు చేయడం ప్రభుత్వం అలసత్యం వహిస్తుందని నాగయ్య విమర్శించారు.ఇంకోవైపు రాముడిపేరు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ఇప్పుడు ఆ రాముడికే శఠగోపం పెట్టిందని ఆరోపించారు. దేవాలయంలో దోపిడీ జరిగినా ప్రధాని మాట్లాడడం లేదు. రాష్ట్రంలో బిజెపి మెల్లిగా వారి పద్ధతులను దిగుమతి చేస్తోంది. దీనికి ఆంధ్ర రాష్ట్రంలోని కుటమీ ప్రభుత్వం లో టిడిపి మద్దతిస్తోంది. ప్రశ్నించిన వారిని మాత్రం ఎలాంటి విచారణ చేయకుండా, వాస్తవాలు నిర్ధారించకుండా గంటల్లో అరెస్టు చేస్తున్నారు. అలాగే స్టాండప్ కమెడియన్లనూ వేధించారనీ ప్రశ్నించిన జర్నలిస్టులను ఉపచట్టం పేరుతో అక్రమ అరెస్టులు




చేస్తున్నారని. వెంటనే ఉపచట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు దేశంలో పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడే సంప్రదాయం తెలుగు ప్రజలకు ఉంది. కేంద్ర ప్రభుత్వ ఆధిపత్యాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. వెంటనే వేధింపులు ఆపాలి, అన్యాయంగా బనాయించిన కేసులను వెనక్కు తీసుకోవాలన్నారు.15న నిరుద్యోగ సమస్య పై దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నాయని, చలో హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు.

**స్థానిక సమస్యలపై సర్వేలు చేయాలి :జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలను ప్రభుత్వ పాఠశాలాలు, ప్రజా వైద్యశాలలను దళిత కాలనిలు , గిరిజన తండా లు, ప్రభుత్వం భూములను గుర్తింపు చేయాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుణగంటి రాజన్న, అలవాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, ఆకుల రాజు, కుంట ఉపేందర్, జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఐటీ కంపెనీల్లో కార్ల అటాచ్‌మెంట్ పేరుతో భారీ మోసం

- ఇద్దరు నిందితుల అరెస్ట్
- మూడు కార్లు, మొబైల్ ఫోన్ స్వాధీనం

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

ఐటీ కంపెనీల్లో కార్లను అటాచ్‌మెంట్ చేసి ప్రతి నెలా అధిక అద్దె ఇప్పిస్తామని వాహన యజమానులను నమ్మించి కార్లు తీసుకుని, వాటిని ఇతరుల వద్ద తాకట్టు పెట్టి లక్షల రూపాయలు కాజేసిన ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏ.జే. మిల్స్ కాలనీ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మూడు కార్లు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితుడు మొహమ్మద్ సోహైల్‌కు చెందిన మారుతి డిజైర్ కారును నెలకు రూ.35 వేల అద్దె వస్తుందని నమ్మించిన ప్రధాన నిందితుడు సింగారపు శ్యామ్ కుమార్ మొదట అడ్వాన్స్‌గా రూ.35 వేలు చెల్లించి కారును తీసుకున్నాడు. అనంతరం ఆ వాహనాన్ని ఇతరుల వద్ద తాకట్టు పెట్టి, బాధితుడికి అద్దె చెల్లించకుండా మోసానికి పాల్పడ్డాడు. ఇదే విధానంలో మరికొంత మంది వాహన యజమానులను కూడా మోసం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ నెల 9న తెలంగాణ జంక్షన్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న సింగారపు శ్యామ్ కుమార్ (ఏ1), ఎం.డి. సోహైల్ (ఏ2)లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. వారి వద్ద నుంచి ఒక మారుతి డిజైర్ కారును స్వాధీనం చేసుకోగా, నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు చింతల్ ఫ్లైఓవర్ కింద దాచిపెట్టిన మరో రెండు కార్లు (మారుతి ఎర్టిగా, మారుతి బలెనో)తో పాటు నేరాలకు ఉపయోగించిన హెచ్ఎమ్‌డీ కీప్యాడ్ మొబైల్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు సింగారపు శ్యామ్ కుమార్ గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. అతనిపై చెన్నారావుపేట, ఇంటేజార్‌గంజ్, ఏ.జే. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే పలు కేసులు నమోదై ఉన్నాయని వెల్లడించారు. ఈ కేసులో పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.




## దేశ సేవలో 'ఏబీవీపీ' పాత్ర అనన్యం

- ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు ముంజంపల్లి దేవేందర్
- కేసముద్రం పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా 78వ ఆవిర్భావ వేడుకలు

**కేసముద్రం, జూలై 09 (ప్రభాత గమనం):**

విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు విద్యార్థులలో జాతీయ భావాలను పెంపొందించడంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) అగ్రగామిగా నిలుస్తోందని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు ముంజంపల్లి దేవేందర్ అన్నారు. గురువారం కేసముద్రం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏబీవీపీ కేసముద్రం శాఖ ఆధ్వర్యంలో సంఘం 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తరి చాణక్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన ముంజంపల్లి దేవేందర్ ఏబీవీపీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విద్యార్థి శక్తిని సమాజ శ్రేయస్సు కోసం ఏకం చేస్తూ ఏబీవీపీ విజయవంతంగా 78వ వసంతంలోకి అడుగుపెట్టిందని హర్షం వ్యక్తం చేశారు. "విద్యారంగం ఒక కుటుంబం" అనే నినాదంతో పనిచేస్తూ, కళాశాలలను కేంద్రంగా చేసుకుని విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ మాత్రమేనని స్పష్టం చేశారు. దేశభక్తి మా ఊపిరి – జాతీయత మా ప్రాణం" అనే ఆశయంతో దేశ విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందని దేవేందర్ పేర్కొన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే, సమాజానికి ఉత్తమ పౌరులను అందించే 'మ్యాన్ మేకింగ్ మిషన్'గా ఏబీవీపీ పనిచేస్తోందన్నారు. యువత విదేశీ సంస్కృతిని వీడి, సమాజాన్ని అధ్యయనం చేస్తూ నూతన ఆవిష్కరణలతో దేశాన్ని ముందుకు నడపాలని కోరారు. విద్యార్థుల శక్తి సామర్థ్యాలను గుర్తించేలా ఏబీవీపీ జూలై 9ని దేశవ్యాప్తంగా 'జాతీయ విద్యార్థి దినోత్సవం'గా నిర్వహిస్తోందని తెలిపారు. వేడుకల్లో ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు ముఖేష్, గణేష్, సురేందర్, నవీన్, చాణక్య పాల్గొన్నారు.



## రాజస్థాన్ ఘటనపై సీపీఐ రాస్తారోకో

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్

**గార్ల, జూలై 9 (ప్రభాత గమనం):**

రాజస్థాన్‌లో మైనర్ బాలికపై జరిగిన సామూహిక లైంగిక దాడి, హత్య ఘటనను నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న మాట్లాడుతూ, మహిళలు, బాలికలపై పెరుగుతున్న లైంగిక దాడులు ఆందోళనకరమని అన్నారు. ఈ ఘటనపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో వేగవంతంగా విచారణ జరిపి నిందితులకు అత్యంత కఠిన శిక్ష విధించాలని, బాధిత కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మహిళల భద్రతకు మరింత పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాస్తారోకో కారణంగా నెహ్రూ సెంటర్ పరిసరాల్లో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాగం రమేష్, మేదరమెట్ల గిరిప్రసాద్, భూక్య హరినాయక్, మాగం లోకేష్, రాజేష్, రాంబాబు, ఉపేందర్, మల్లేశం, రాములు, ఉదయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 'యాప్' యూరియాపై అన్నదాతల అగ్రహం

- మీసేవలో వసూళ్లపై బీఆర్ ఎస్ నిప్పులు
- రైతు రాజ్యం అంటే రోడ్ల మీద నిలబెట్టడమేనా?
- తుగ్లక్ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి
- మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ డిమాండ్



**గార్ల, జూలై 09 (ప్రభాత గమనం):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన యూరియా బుకింగ్ యాప్ విధానంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. రైతు రాజ్యం తెస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు, నేడు అన్నదాతలను ఎండనక, వాననక మీసేవ కేంద్రాల ముందు క్యూ లైన్లలో నిలబెడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు, గార్ల మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.చేతిలో నాగలి పట్టి పొలాల్లో చెమటోడ్చే రైతులకు స్మార్ట్‌ఫోన్ ఇచ్చి యాప్‌లలో బుక్ చేసుకోమనడం పాలకుల అవివేకానికి నిదర్శనమని రమేష్ విమర్శించారు. "దేశానికి అన్నం పెట్టే నా రైతన్నలకు డిజిటల్ పాఠాలు నేర్పుతారా? సర్వర్లు డౌన్ అయితే రైతుల గుండెలు డౌన్ అవ్వాలా?" అని ఆయన ప్రశ్నించారు. యాప్ వాడటం రాని అమాయక రైతులు మీసేవ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, అక్కడ ఒక్కో బుకింగ్‌కు ₹10 అదనపు చార్జీలు వసూలు చేస్తూ రైతులను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ పది రూపాయల దగా వెనుక రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయల దోపిడీ దాగి ఉందని ఆయన మండిపడ్డారు. తెల్లవారుజామున 4 గంటలకే ఇల్లు వదిలి, మీసేవ కేంద్రాల ముందు చెప్పులను క్యూలో పెట్టి రైతులు గంటల తరబడి వేచి చూస్తున్నా.. ఏసీ రూముల్లో కూర్చున్న మంత్రులకు ఆ గోస వినిపించడం లేదా అని నిలదీశారు. వెంటనే తుగ్లక్ యాప్ విధానాన్ని, మీసేవ బుకింగ్ నిబంధనలను రద్దు చేయాలి. మునుపటి లాగే ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా ప్రాథమిక సహకార సంఘాలు (సొసైటీలు), లోకల్ డీలర్ల ద్వారా నేరుగా రైతులకు యూరియా బస్తాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించాలి

- సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో వరి సాగు చేయొద్దు
- తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి
- జూలై 15 తర్వాత జలాశయాల నీటి నిల్వల ఆధారంగా పంటలపై రైతులకు మార్గదర్శకాలు
- మహారాష్ట్ర, కర్ణాటక వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలి
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- వ్యవసాయం, వర్షపాతం పరిస్థితులపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్




**మహబూబాబాద్, జులై 9(ప్రభాత గమనం):**

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి నిల్వలు, ఖరీఫ్ పంటల ప్రణాళికపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. కృష్ణా బేసిన్‌లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, ఇప్పటివరకు ఎగువ రాష్ట్రాల నుంచి ఎలాంటి ప్రవాహం రాలేదన్నారు. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో తాగునీటికి మాత్రమే సరిపడా నీరు అందుబాటులో ఉందన్నారు. గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్, సింగూరు, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ఇప్పటివరకు వరద రాలేదని, వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాల అవకాశాలు లేవని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు. నిపుణుల అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో ఆగస్టులో మాత్రమే సాధారణానికి సమీపంలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జూలైలో 25 శాతం, ఆగస్టులో 9 శాతం, సెప్టెంబరులో 42 శాతం, అక్టోబరులో 55 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వచ్చే వరదలపైనే కృష్ణా, గోదావరి ప్రాజెక్టులు నిండే పరిస్థితి ఆధారపడి ఉందని, ఆ అవకాశాలు కూడా పరిమితంగానే ఉన్నాయని తెలిపారు. గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు ప్రణాళికలు లేవని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి ఆదేశించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల పరిధిలో సాధ్యమైన మేరకు నీటిని తరలించి చెరువులు, కుంటలు నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు, ప్యాక్స్‌ల ద్వారా రైతులకు నీటి లభ్యత, వర్షపాతం అంచనాలపై విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి రైతు వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పంటలు సాగు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం, జలాశయాల్లో నీటి కొరతపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు, రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, అప్పటివరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో పరిస్థితి వాస్తవమని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 132 లక్షల ఎకరాల సాగు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 55 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందన్నారు. జిల్లాలోని నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి పంటల వైవిధ్యీకరణను విస్తృతంగా ప్రోత్సహించాలని, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులతో.. జిల్లాలోని నీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి, ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పంటల సాగుతో అధిక లాభాలు

- పంట మార్పిడి విధానంపై అవగాహన పెంచుకోవాలి
- నానో యూరియా వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలి
- వడ్డీ లేని రుణాలతో కొత్త వ్యాపారాలను ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్, జులై 9(ప్రభాత గమనం):**

స్వయం సహాయక సంఘాల ద్వారా "పంట మార్పిడి" చేసి ప్రతీ మండలంలో అన్ని రకాల కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు కొబ్బరి, కోకో, అవకాడో పంటల సాగుతో అధియాక ఆదాయం అవసరానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలన్నారు. గురువారం నాడు జిల్లా సమైఖ్య, మండల మహిళా సమైఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు స్వయం సహాయక సంఘాల సభ్యులకు కలెక్టర్ &జిల్లా మెజిస్ట్రేట్, మహబూబాబాద్ స్నేహ శబరీష్, అధ్యక్షతన పంట మార్పిడి పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల ద్వారా మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు, కొబ్బరి, కోకో, అవకాడో, మొదలైన వాటి పై ఉద్యాన శాస్త్రవేత్తలు, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ మరియు ఉద్యాన అధికారుల సమక్షంలో అవగాహన చేయడం జరిగింది. కలెక్టర్ మహబూబాబాద్ సంబందిత అధికారులు, మహిళా సమైఖ్య సభ్యులతో చర్చించి రైతాంగం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని తెలిపినారు. గత వానాకాలం, యాసంగి సీజన్లలో రైతాంగం వరి, మొక్కజొన్న వంటి పంటలు డిమాండ్ కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. అందరూ పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనుక రైతాంగం అధిక ఆదాయాన్నిచ్చే కూరగాయలు, ఆయిల్ పామ్,పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు, కొబ్బరి, కోకో, అవకాడో, మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని తెలిపినారు. తక్కువ నీరు, ఆధునిక పద్ధతులైన ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ట్రెల్లీస్, పందిరి సాగు, సేంద్రీయ సాగు వంటి పద్దతులను పాటించాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రస్తుత ఎల్నినో మరియు మారుతున్న వాతావరణ పరిస్తితులకు అనుగుణంగా తక్కువ నీటితో పండే పంటలైన కూరగాయాలను అదనపు విస్తీర్ణం కొరకు ప్రతీ మండలసమైఖ్య ద్వారా 30 ఎకరాలలో పంట మార్పిడి చేపట్టి అన్ని రకాల కూరగాయల సాగు చేయాలని తెలిపారు. దీనికి ప్రభుత్వ శాఖల ద్వారా విత్తనాలు, మల్చింగ్, బిందు సేద్యం,సోలార్ విద్యుత్ కంచెలు, మార్కెటింగ్, మొదలైన సౌకర్యాలు, రాయితీలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీ లేని రుణాలను వినియోగించుకుని అధిక లాభాలు కలిగిన వినూత్న కొత్త వ్యాపారాలను ప్రారంభించాలని, నూతన ఆవిష్కరణల ద్వారా కావలసిన సలహాలు సూచనలు ఇవ్వడం కోసం ప్రత్యేక విభాగాలు ఉన్నాయని సూచించారు. ప్రతీ నియోజక వర్గ స్థాయి, జిల్లా స్థాయి షి మార్ట్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రతీ మండలం నుండి పంట వారీగా (కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ, అపరాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు మొదలైనవి) ఒక ఆదర్శ రైతును జనవరి 2027 వరకు తీర్చి దిద్ది సదరు రైతు ఎకరానికి లక్షల్లో ఆదాయం పొందే విధంగా చేసి ఆ విజయగాథలను విస్తృతంగా ప్రచారం చేస్తూ అందరకి అందుబాటులో ఉంచాలన్నారు. వి బి జి రామ్ జీ ఉపాధి పథకం ద్వారా జంతు సంతతిని అరికట్టే కేంద్రాలు ఏర్పాటు చేయుట, సోలార్ విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయుట, షేడ్ నెట్ లు ఏర్పాటు చేయుట, పాలీ హౌజులు, నీటి కుంటలు మొదలైన పథకాలను బ్యాంక్ లింకేజీ తో ఏర్పాటు చేసి మార్కెట్ డిమాండ్ కు తగ్గట్టు అవసరమయ్యే పంటలను సాగు చేయుటకు సకల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంట మార్పిడి, వాణిజ్య పంటల సాగు అంశాలలో జిల్లాలోని కొత్తగూడ, గంగారం మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ముందు (25) ఎకరాలను గుర్తించాలని, స్వయం సహాయక మండల, జిల్లా సమైఖ్యలలోని మహిళా రైతులు, ఇతర రైతులను చైతన్యపరిచి, సుగంధ తైల పంటలు సాగు అయ్యే విధంగా అన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఇతర వాణిజ్య పంటలను సాగు చేసేందుకు ప్రోత్సహించాలని, ఇందుకోసం ప్రభుత్వం నుండి సబ్సిడీ అందజేయడం జరుగుతుందని, వాణిజ్య పంటల మార్కెటింగ్ కోసం హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ తదితర ప్రదేశాలలో సంప్రదింపులు జరిపి రైతులకు ఆర్థిక లాభాలు రావడం కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.



## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, 'పోడు' పట్టాలు ఇవ్వాలి

- కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు పేదలను వంచించాయి
- గార్ల మండల వ్యాప్తంగా గిరిజన గ్రామాల్లో న్యూ డెమోక్రసీ బృందం పర్యటన

**గార్ల, జూలై 09 (ప్రభాత గమనం):**

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అలాగే గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చిన్న కిష్టాపురం, గార్ల తదితర గ్రామాల్లో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పర్యటించి, స్థానిక పేదలు, గిరిజనుల సమస్యలపై వారు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా జి. సక్రు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక కేవలం తమ పార్టీకి చెందిన వారికే ఇళ్లను కేటాయిస్తూ నిజమైన అర్హులకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి, నేటికీ ఆ వాగ్దానాన్ని విస్మరించడం దారుణమన్నారు."కేంద్రంలో అందరికీ ఇళ్లు నిర్మిస్తామని ప్రధాని మోదీ ప్రజలను మోసం చేస్తే, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తూ ప్రజలను వంచిస్తోంది."ప్రభుత్వాలు మారుతున్నా పేదల బతుకులు మారడం లేదని, కనీసం తల దాచుకోవడానికి చిన్నపాటి ఇల్లు కూడా లేని దుస్థితిలో పేదలు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికీ ఎందరో అర్హులు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారని సర్వేలో తేలిందని పేర్కొన్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి, రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అలాగే పోడు భూములపై గిరిజనులకు సర్వహక్కులు కల్పిస్తూ పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదల పక్షాన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అటవీ సంపదను పరిరక్షణకు ప్రత్యేక నిఘా

- కొత్తగూడ అటవీ శాఖ అధికారి వంశీకృష్ణ
- ముస్మి గ్రామంలో అక్రమ టేకు కలప స్వాధీనం

**కొత్తగూడ, జూలై 9(ప్రభాత గమనం):**

అక్రమంగా నిల్వ ఉంచిన టేకు దుంగలపై అటవీ శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి భారీ మొత్తంలో టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మి గ్రామంలో అటవీ అభివృద్ధి అధికారి (ఎఫ్డీవో) గూడూరు, అటవీ పరిధి అధికారి (ఎఫ్ఆర్వో) కొత్తగూడ ఆధ్వర్యంలో సెక్షన్ అధికారులు, బీట్ సిబ్బంది, బేస్ క్యాంప్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా గుర్తించిన ఓ ఇంటిని సోదా చేయగా సుమారు 68 టేకు దుంగలు (మంచి, దెబ్బతిన్న దుంగలు కలిపి) లభ్యమయ్యాయి. స్వాధీనం చేసుకున్న టేకు దుంగలను కొత్తగూడ రేంజ్ కార్యాలయానికి తరలించి చట్టపరమైన ప్రక్రియను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన మరిన్ని టేకు దుంగలు గుర్తిస్తే వాటిని కూడా స్వాధీనం చేసుకుని అటవీ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కొత్తగూడ రేంజ్ అధికారి వంశీకృష్ణ వెల్లడించారు. ప్రజలు అక్రమ అటవీ కార్యకలాపాలపై సమాచారం అందించి శాఖకు సహకరించాలని రేంజ్ అధికారి వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్

- 13 స్వర్ణ పతకాలతో సహా మొత్తం 28 పతకాలు సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్
- అభినందించిన సీపీ శ్వేత



**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

మూడు రోజుల పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామునూరు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ గురువారం ఘనంగా ముగిసింది. ఈ పోటీల్లో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు పాల్గొని తమ వృత్తి నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ డ్యూటీ మీట్‌లో కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ పతకాలు అందజేసి అభినందించారు. పోటీల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి 13 స్వర్ణ పతకాలతో పాటు మొత్తం 28 పతకాలను కైవసం చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12 పతకాలు, మహబూబాబాద్ జిల్లా 13 పతకాలు, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ 9 పతకాలు సాధించాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన అధికారులు త్వరలో మల్కాజిగిరి కమిషనరేట్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ, డ్యూటీ మీట్‌లు పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రమశిక్షణతో కూడిన కఠోర సాధన ద్వారా విధి నిర్వహణలో మరింత సమర్థత సాధించడంతో పాటు పని ఒత్తిడిని అధిగమించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. జోనల్ స్థాయిలో చూపిన ప్రతిభను రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ కొనసాగించి మరిన్ని విజయాలు సాధించాలని పోలీస్ అధికారులను ఆమె ప్రోత్సహించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు శ్రీనివాస్, బాలస్వామి, ఏసీపీ సురేంద్ర, డీఎస్పీలు శ్రీనివాస్, సాంబరాజు, ఆర్ఐ సతీష్, ఇన్‌స్పెక్టర్లు క్రాంతికుమార్, విశ్వేశ్వర్, ఎస్ఐ విజయ్‌కుమార్, ఆర్ఎస్ఐ శ్రవణ్‌కుమార్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374